క్లుప్తంగా

ఉపాధ్యాయులకు పదోన్నతి పత్రాల అందజేత



ఉపాధ్యాయులకు నియామక పత్రం అందిస్తున్న పీఓ సూర్యతేజ

బుట్టాయగూడెం: ఐటీడీఏ కేఆర్‌పురం గిరిజన సంక్షేమ శాఖలో ఉన్న ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గ్రేడ్‌–2 సహాయ ఉపాధ్యాయుల ఖాళీ పోస్టులను ప్రభుత్వ విధి విధానాలకు అనుగుణంగా అర్హులైన ఎస్‌జీటీలకు స్కూల్‌ అసిస్టెంట్‌లుగా, ఎల్‌ఎఫ్‌ఎల్‌ ప్రధానోపాధ్యాయురాలిగా పదోన్నతులు కల్పించినట్టు ఐటీడీఏ పీఓ ఎం సూర్యతేజ తెలిపారు. బుధవారం పదోన్నతులు పొందిన 16 మందికి గెజిటెట్‌ ప్రధానోపాధ్యాయులు గ్రేడ్‌–2లుగా పదోన్నతుల పత్రాలను అందజేశారు. ఈ విద్యాసంవత్సరంలో 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని పీఓ ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీడీ పీవీఎస్‌ నాయుడు, డీవైఈఓ కె.నీలయ్య, ఏఎంఓ కె.శిరమయ్య, కె.సృజన తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ల సేవలకు ప్రాధాన్యత



అన్నవరంతో ఎమ్మెల్యే బాలరాజు, రాష్ట్ర కార్యదర్శి తాతారావు

కొయ్యలగూడెం: వైఎస్సార్‌ సీపీలో సీనియర్‌ నాయకులు, ప్రజాప్రతినిధుల సేవలకు మరింత ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. గురువారం ఉదయం కొయ్యలగూడెం పీఏసీఎస్‌ మాజీ అధ్యక్షుడు, కాపు సేవా సంఘం మాజీ అధ్యక్షుడు మేకల అన్నవరాన్ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కొయ్యలగూడెం టౌన్‌లో పార్టీ పటిష్టతకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అన్నవరానికి బాలరాజు సూచించారు. మండల వ్యాప్తంగా ఉన్న ఆయన బంధుగణాన్ని పార్టీలో చురుకైన పాత్ర వహించేలా, కాపు సామాజిక వర్గానికి చెందిన సీనియర్‌ నేతలను కూడగట్టుకొని వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. అనివార్య కారణాలవల్ల స్థానిక ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి సేవలందించలేకపోయిన అన్నవరంకు ప్రాధాన్యత గల బాధ్యతలు అప్పగించాల్సిందిగా అధిష్టానం ఆదేశించిందని బాలరాజు చెప్పారు. వైఎస్సార్‌ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోతన తాతారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు పాల్గొన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్‌కు వితరణ



బాధితుడికి ఆర్థిక సాయం అందజేస్తున్న మండల ఉపాధ్యాయులు

కామవరపుకోట: ఇటీవల గుండె వ్యాధితో హైదరాబాదులో కిమ్స్‌ ఆసుపత్రిలో చేరిన కామవరపుకోట మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ కంప్యూటర్‌ ఆపరేటర్‌ చింతపల్లి ఎలీషాకు మండల ఉపాధ్యాయులు, రిటైర్డ్‌ ఉపాధ్యాయులు రూ.4.25 లక్షలు చికిత్స నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓలు డి.సుబ్బారావు, సీహెచ్‌ ప్రశాంత్‌ కుమార్‌ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవడం హర్షణీయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్ల నాగేశ్వరరావు, టోకూరి బలరాం, మల్లరాజు, పాల్‌, గిరిబాబు, భూషణరాజు, లింగాల ధర్మేష్‌, కరిపోతు దుర్గారావు, జీవన ప్రసాద్‌ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం



ఆశన్నగూడెంలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎలీజా

లింగపాలెం : ప్రజల అభివృద్ధి, సంక్షేమమే సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. బుధవారం లింగపాలెం మండలం ఆశన్నగూడెం గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయం, ఆర్‌బీకే, వైఎస్సార్‌ హెల్త్‌ క్లీనిక్‌ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామ సర్పంచ్‌ పానుగంటి పద్మజ రాము, ఎంపీపీ ముసునూరి వెంకటలక్ష్మి, రాష్ట్ర లెబర్‌ వెల్ఫేర్‌ బోర్డు వైస్‌ చైర్మన్‌ దయాల నవీన్‌బాబు, వైస్‌ ఎంపీపీ కర్లపూడి జాన్సి, మార్కెట్‌ యార్డు డైరెక్టర్‌ కుప్పాల రామకృష్ణ, యడవల్లి, భోగోలు సర్పంచ్‌లు కట్టుబోయిన రమేష్‌, తాడేపల్లి శాంతరావు, నాయకులు మండలపు నరసింహరావు, కొత్తూరి రమేష్‌ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్‌

వైఎస్సార్‌ సీపీ పార్లమెంట్‌ సమన్వయకర్త సునీల్‌



బుట్టాయగూడెం : వంకవారిగూడెంలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న సునీల్‌, బాలరాజు దంపతులు



బుట్టాయగూడెం : పి.అంకంపాలెంలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు



పోలవరం రూరల్‌: వలంటీర్లను అభినందించిన ఎమ్మెల్యే బాలరాజు, రాజ్యలక్ష్మిలు

బుట్టాయగూడెం (జీలుగుమిల్లి): రాష్ట్ర ప్రజలకు మంచి భవిష్యత్తు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని వైఎస్సార్‌ సీపీ ఏలూరు పార్లమెంట్‌ సమన్వయకర్త కారుమూరి సునీల్‌, ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తెల్లం రాజ్యలక్ష్మి అన్నారు. జీలుగుమిల్లి మండలం పి.అంకంపాలెంలో సీసీ రోడ్లు, సచివాలయం, కామయ్యపాలెంలో సీసీ రోడ్లు, సచివాలయం, ఆర్‌బీకే, వంకవారిగూడెంలో సీసీ రోడ్లు, స్వర్ణవారిగూడెంలో సచివాలయం, సీసీ రోడ్లను బుధవారం వారు ప్రారంభించి మాట్లాడారు. గ్రామ వలంటీర్‌ వ్యవస్థ ద్వారా గ్రామ స్థాయిలోనే ప్రజలకు సంక్షేమ పథకాలను నేరుగా అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు. ఎన్నికల హామీలు 99 శాతం అమలు చేసి ప్రజల సంతోషాన్ని కోరుకుంటున్న జగనన్న రెండోసారి సీఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌ సీపీ గెలుపుకు కృషి చేయాలని కోరారు.

పనుల ప్రారంభోత్సవం, ప్రచారం

జీలుగుమిల్లి మండలంలో కారుమూరి సునీల్‌, తెల్లం బాలరాజు, తెల్లం రాజ్యలక్ష్మిలు పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. మహిళలను పెద్దలను, వృద్ధులను పలకరిస్తూ ప్రభుత్వం నుంచి పథకాలు అందాయా అని ఆరా తీశారు. జెడ్పీటీసీ మల్లం వసంతరావు, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం మండల కన్వీనర్‌లు చందా ప్రసాద్‌, అల్లూరి రత్నాజీరావు, పార్టీ సీనియర్‌ నాయకులు ఆరేటి సత్యనారాయణ, వైస్‌ ఎంపీపీలు సోమగాని శ్రీనివాస్‌, ఉప్పల లలితకుమారి, నాయకులు గూడవల్లి శ్రీనివాసరావు, చిట్టిబొమ్మ శ్రీనివాసరావు, కొప్పుల బాబు, కక్కిరాల రాము, బి.ప్రేమ్‌కుమార్‌, సున్నం సురేష్‌, కుంజా చిన్నరాముడు, పేరాబత్తుల వినయ్‌, శ్రీపతిసాయి, కొప్పుల మహేష్‌, కుసుమ వెంకట్‌, ఎం బాబు, వెంకట్రావు, తగరం రాంబాబు, గంధం బోస్‌, తహసీల్దార్‌ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ మంగతయారు, ఎస్సై చంద్రశేఖర్‌, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ నెల 16 నుంచి 21 వరకు నిర్వహించే జీలుగుమిల్లి జగదాంబ అమ్మవారి తిరణాళ్ల పోస్టర్‌ను కారుమూరి సునీల్‌, ఎమ్మెల్యే బాలరాజు, రాజ్యలక్ష్మి, ఆలయ కమిటీ ప్రతినిధులు ఆవిష్కరించారు.

భవనాల ప్రారంభం

పోలవరం రూరల్‌: పోలవరం మండలం కొరుటూరు గ్రామానికి పి.నారాయణపురం వద్ద ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో రూ.81లక్షలతో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్‌ క్లీనిక్‌లను ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, పార్టీ పోలవరం నియోజకవర్గ సమన్వయకర్త తెల్లం రాజ్యలక్ష్మిలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ గ్రామస్తులకు అన్ని రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వలంటీర్లకు పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, ఎంపీడీఓ జి.శ్రీను, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజలను ధర్మయుద్ధానికి సిద్ధం చేయాలి



జంగారెడ్డిగూడెం : మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్‌

జంగారెడ్డిగూడెం: ప్రజలను చైతన్య పరిచి ధర్మయుద్ధానికి సిద్ధం చేయాల్సి బాధ్యత బూత్‌ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లదే అని వైఎస్సార్‌ సీపీ ఏలూరు పార్లమెంట్‌ అభ్యర్థి కారుమూరి సునీల్‌ కుమార్‌, చింతలపూడి నియోజకవర్గ అభ్యర్థి కంభం విజయరాజు అన్నారు. జంగారెడ్డిగూడెం లయన్స్‌ క్లబ్‌లో బుధవారం నిర్వహించిన 'మేము, మా బూత్‌ సిద్ధం' కార్యక్రమంలో వారు మాట్లాడారు. వచ్చే 45 రోజుల్లో ఓటర్లను చైతన్య పరచాలన్నారు. అత్యధిక మెజార్టీతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు టీడీపీ, జనసేనలు వేసే ఎత్తులు, జిమ్మిక్కులను తిప్పికొట్టాలని కోరారు. జగన్‌ తన పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించారని, ముఖ్యంగా విద్య, వైద్యంపై ఆయన తీసుకున్న శ్రద్ధ ఎనలేనిదని వివరించారు. కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల బూత్‌ కమిటీ రీజినల్‌ కోఆర్డినేటర్‌ బీవీఆర్‌ చౌదరి, ఏలూరు జిల్లా జేసీఎస్‌ కోఆర్డినేటర్‌ అనిల్‌ కుమార్‌ గౌడ్‌, చింతలపూడి నియోజకవర్గ సచివాలయం కన్వీనర్‌ రాఘవరాజు ఆదివిష్ణు, జంగారెడ్డిగూడెం పట్టణ అధ్యక్షులు సీహెచ్‌ అచ్చిరాజు, పీపీఎస్‌ చంద్రరావు, బత్తిన చిన్న, వైస్‌ చైర్మన్‌ ముప్పిడి అంజి, పంది రాజా, మానవతా మూర్తి, విజయ్‌, 38 బూత్‌ల కన్వీనర్‌లు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌ సీపీ విజయం తథ్యం

పార్టీ సమన్వయకర్త విజయరాజు



సభలో ప్రసంగిస్తున్న వైఎస్సార్‌ సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త విజయరాజు



సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కు అందిస్తున్న విజయరాజు



కొవ్వూరిగూడెంలో మాట్లాడుతున్న పార్టీ సమన్వయకర్త విజయరాజు

చింతలపూడి : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో చింతలపూడి నియోజకవర్గంలో వైఎస్సార్‌ సీపీ విజయం తథ్యమని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కర్త కె.విజయరాజు ధీమా వ్యక్తం చేశారు. చింతలపూడి నగర పంచాయితీ పరిధిలోని కొవ్వూరిగూడెం, వైఎస్‌ఆర్‌ కాలనీ, మోడల్‌కాలనీల్లో బుధవారం ఆయన పర్యటించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులతో పరిచయ కార్యక్రమాలు నిర్వహించారు. సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అన్నారు. అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజలు బాగుండాలని సీఎం జగన్‌ అహర్నిశలూ శ్రమిస్తున్నారని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంక్షేమ ప్రదాత జగనన్నకు అండగా నిలవాలని ప్రజలను కోరారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల ద్వారా తెలుగు తమ్ముళ్లు ప్రజలను దోచుకుతిన్న విషయాన్ని గుర్తుచేశారు. విజయరాజుకు పట్టణంలో అడుగడుగునా కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. కాలనీ వాసులు తమ సమస్యలను వివరించడంతో పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని విజయరాజు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్‌, పార్టీ పట్టణ కన్వీనర్‌ కొప్పుల నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర సేవాదళ్‌ కార్యదర్శి గంధం చంటి, చిల్లపల్లి శివకుమార్‌, జి.రాజేష్‌ నాయుడు, కలకుర్తి నాగేశ్వరరావు, ఆర్‌ రామారావు, దారా పేర్రాజు, కొవ్వూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లు వారధులు

ప్రజలకు, ప్రభుత్వానికి ప్రజలకు వారధులు వలంటీర్లని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త విజయరాజు అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం వలంటీర్లు, గృహసారథులు, బూత్‌ కమిటీ కన్వీనర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. గౌరవ వేతనంతో అనేక సేవలు అందిస్తోన్న వలంటీర్లను అభినందించారు. సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని, జగన్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునే వరకు విశ్రమించకూడదని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్‌ ఫండ్‌ చెక్కును లబ్ధిదారురాలికి విజయరాజు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్‌ నాగేశ్వరరావు, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి కె.ఏలియ, పట్టణ సచివాలయాల కన్వీనర్‌ ఎం దుర్గారావు, పట్టణ బూత్‌ కమిటీల కన్వీనర్‌ వెంపా కృష్ణ, మండల ఎన్నికల ఇన్‌చార్జి జి.రాజేష్‌ నాయుడు, ఏఎంసీ డైరెక్టర్‌ ఎం ఇమ్మానియేలు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌ ఎస్‌ కాంతారావు, మాజీ ఎంపీటీసీ వై.కుమారి, అన్నపూర్ణ, ఎం కుమారి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌ సీపీని బలపరుద్దాం

జగన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకొనేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కె.విజయరాజు పిలుపు నిచ్చారు. స్థానిక మార్కెట్‌ కమిటీ ఆవరణలో ట్యాక్సీ, ఓనర్స్‌, డ్రైవర్ల అసోసియేషన్‌ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వాహన మిత్ర పథకం ద్వారా ఐదేళ్లలో నియోజకవర్గంలో 1,520 మందికి రూ.5.54 కోట్లు సీఎం జగన్‌ ట్యాక్సీ, ఆటో డ్రైవర్లకు నేరుగా జమ చేశారని వివరించారు. జగనన్న మేలును గుర్తు పెట్టుకుని పార్టీ బలపరచాలని విజ్ఞప్తి చేశారు. డ్రైవర్లు తమ సమస్యలను విజయరాజు దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ట్యాక్సీ ఓనర్స్‌, డ్రైవర్ల అసోసియేషన్‌ ఆధ్వర్యంలో విజయరాజును ఘనంగా సత్కరించారు. అసోసియేషన్‌ అధ్యక్షుడు యర్రా ప్రసాద్‌, ఉపాధ్యక్షుడు ఎస్‌కే బాషా, కార్యదర్శి బి.జయరాజు, అమరావతి కారు డ్రైవర్స్‌ యూనియన్‌ నాయకులు ఎస్‌ రామారావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు పెద్దపీట

మహిళలకు అన్ని రంగాల్లో వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని నియోజకవర్గ సమన్వయకర్త విజయరాజు అన్నారు. స్థానిక మండల పరిషత్‌ సమావేశ మందిరంలో వైఎస్సార్‌ టీచర్స్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. తొలుత సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏఎంసీ చైర్‌పర్సన్‌ జగ్గవరపు జానకిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో విజయరాజు మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు, దాడులను అరికట్టడానికి దిశ చట్టాన్ని తీసుకొచ్చారని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌ పర్సన్‌ జగ్గవరపు జానకిరెడ్డి, జెడ్పీటీసీ ఎం నీరజాసుధాకర్‌, వైస్‌ ఎంపీపీ ఎస్‌ వరలక్ష్మి, మండల పరిషత్‌ పరిపాలనాధికారిణి కామేశ్వరి, సీడీపీఓ మాధవి, ఏఓ మీనాకుమారి, తహసీల్దార్‌ గోపాలకృష్ణ, ఎంపీడీఓ చిన్నరాట్నాలు పాల్గొన్నారు.

వర్జీనియా కొనుగోళ్లు ప్రారంభం



కొయ్యలగూడెం వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్లను పరిశీలిస్తున్న ఈడీ శ్రీధర్‌బాబు

కొయ్యలగూడెం: వర్జీనియా పొగాకు వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్లను బోర్డు ఈడీ అద్దంకి శ్రీధర్‌బాబు బుధవారం ప్రారంభించారు. అంకాలగూడెం క్లస్టర్‌కు చెందిన 27 బేళ్లను విక్రయానికి తీసుకురాగా అన్ని బేళ్లను ఏడు కంపెనీలకు చెందిన ప్రతినిధులు కేజీ ధర రూ.240కు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా రైతు ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈడీ మాట్లాడుతూ ముమ్ముందు నాణ్యమైన పొగాకుకు మరింత గిట్టుబాటు ధర లభించే అవకాశం ఉందని చెప్పారు. రైతు ప్రతినిధులు కాకర్ల నంది, ముప్పనాపల్లి వెంకటేశ్వరరావు, అడప సత్తిబాబు, ఎస్‌కే సయ్యద్‌బాజీ, యాగంటి సుధాకర్‌ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే లక్ష్యం

జంగారెడ్డిగూడెం రూరల్‌: ఇన్‌పుట్‌ సబ్సిడీ, తుఫాన్‌ పంట నష్టం అందించేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడంపై గురవాయిగూడెం రైతు భరోసా కేంద్రంలో ప్రజాప్రతినిధులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్‌ గుబ్బల సత్యవేణి, ఎంపీటీసీ కొయ్య రమారెడ్డిలు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పరిపాలన చేస్తుందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు దల్లి బాలు, యమసాని భాస్కర్‌, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు వేముల బాల గురవయ్య, సచివాలయం కన్వీనర్‌ కొయ్య లీలాధరరెడ్డి, అవినాష్‌ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన



కుట్కూరులో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలరాజు, రాజ్యలక్ష్మి, సునీల్‌ కుమార్‌

వేలేరుపాడు: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. బుధవారం మండలంలోని కట్కూరు ఆర్‌అండ్‌ఆర్‌ కాలనీలో సచివాలయం, హెల్త్‌ క్లీనిక్‌, ఆర్‌బీకే భవనం, నార్లవరం ఆర్‌ అండ్‌ఆర్‌ కాలనీలో, తిరుమలాపురంలో, రేపాకగొమ్ము 1, 2 ఆర్‌అండ్‌ఆర్‌ కాలనీల్లో సచివాలయం, హెల్త్‌క్లీనిక్‌, ఆర్‌బీకేలు ఆయన వైఎస్సార్‌సీపీ పోలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌ తెల్లం రాజ్యలక్ష్మి, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌తో కలిసి ప్రారంభించారు. స్థానికులతో మాటామంతి నిర్వహించారు. ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడుతోన్న నిరంతర కృషీవలుడు జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి సీఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వల్ల లక్ష్మీదేవి, జెడ్పీటీసీ గుజ్జా రామలక్ష్మి, సర్పంచ్‌ కట్టి ఉదయ్‌ కిరణ్‌, లక్ష్మణ్‌ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌ గౌడ్‌, ఉపాధ్యక్షులు కామినేని వెంకటేశ్వరావు, గుద్దేటి భాస్కర్‌, యూత్‌ నాయకులు బద్దే ప్రేమ్‌కుమార్‌, చింతపల్లి వీరబ్రహ్మం, సచివాలయ సిబ్బంది, మెడికల్‌ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలి



నోడల్‌ అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ

జగారెడ్డిగూడెం: ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలని నోడల్‌ అధికారులు, ఎన్నికల సిబ్బందికి ఆర్డీఓ కె.అద్దయ్య సూచించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం నోడల్‌ అధికారులకు ఎన్నికల విధులపై అవగాహన కల్పిలంచారు. ఈ సందర్భంగా అద్దయ్య మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలో 273 పోలింగ్‌ స్టేషన్‌లు ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గ పరిధిలో నియమించిన నోడల్‌ అధికారులకు ఎన్నికల నియమావళి, నిబంధనలు, బాధ్యతలు వివరించామన్నారు.


గిరిజన దర్బారులో వినతుల వెల్లువ




గిరిజన దర్బారులో వినతిపత్రాలు స్వీకరిస్తున్న పీఓ సూర్యతేజ

బుట్టాయగూడెం: గిరిజన దర్బారులో వచ్చిన ఫిర్యాదులకు పరిష్కారం చూపుతామని ఐటీడీఏ పీఓ ఎం సూర్యతేజ అన్నారు. మండలంలోని కేఆర్‌పురం ఐటీడీఏలో బుధవారం నిర్వహించిన గిరిజన దర్బారులో బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, వేలేరుపాడు, కుక్కునూరు, పోలవరం మండలాల నుంచి పలు సమస్యలపై వినతిపత్రాలను పీఓకు అందజేశారు. బుట్టాయగూడెం మండలంలో ఉన్న తన భూమికి ఎస్డీసీ కోర్టులో ఆర్డర్‌ ఇచ్చిందని, మళ్లీ ఎస్డీసీ కోర్టులోనే ఆ భూమికి వేరే వారికీ ఆర్డర్‌ ఇచ్చారని తనకు న్యాయం చేయాలని జంగారెడ్డిగూడెం మండలం అక్కంపేటకు చెందిన మద్దిపాటి ముక్కయ్య అనే వ్యక్తి కోరారు. వేలేరుపాడు మండలం సిద్దారంకు చెందిన మల్లెల కాంతారావురెడ్డి, మల్లమ్మలు ఆర్‌అండ్‌ఆర్‌ ప్యాకేజీ మంజూరు చేయాలని కోరారు. తనకు ఉపాధి కల్పించాలని పోలవరం మండలం జిల్లెళ్లగూడెంకు చెందిన కేరం గౌరీరత్నం, పోలవరం మండలం కొండ్రుకోటకు చెందిన ముత్యాలరావు, బుట్టాయగూడెం మండలం కొమ్ముగూడెంకు చెందిన కె.రాజు వినతి పత్రాలు అందజేశారు. కుక్కునూరు మండలం కొత్తూరు నిర్వాసితులకు ఇళ్లలు కేటాయించాలని, కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా పునరావాస పరిహారం చెల్లించాని సీపీఎం నాయకులు నాగేంద్రరావు, ఎం సాయికిరణ్‌ల ఆధ్వర్యంలో పీఓకు వినతిపత్రం అందజేశారు.

సొసైటీల పటిష్టతకు చర్యలు



కె.జగ్గవరంలో మాట్లాడుతున్న చైర్మన్‌ మధు



మక్కినవారిగూడెంలో మాట్లాడుతున్న చక్రవర్తి

టి.నరసాపురం: సహకార సంఘాల పటిష్టతకు వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందని కె.జగ్గవరం, మక్కినవారిగూడెం, మధ్యాహ్నపువారిగూడెం సహకార సంఘాల చైర్మన్‌లు వాసిరెడ్డి మధు, పిన్నమనేని చక్రవర్తి, దాసరి రాంబాబు పేర్కొన్నారు. ఆయా సొసైటీల వద్ద బుధవారం ఏర్పాటుచేసిన సంఘ జనరల్‌ బాడీ సమావేశాలకు వారు అధ్యక్షత వహించి మాట్లాడారు. సొసైటీల బలోపేతం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. ఐదేళ్లలో సహకార సంఘాలు రైతులకు విస్తృత స్థాయిలో సేవలు అందించాయని, పెట్రోల్‌ బంకులు, ఎరువుల వ్యవహారాలతో పాటు రైతులకు ఆయా సంఘాల పరిధిలో నూతన గొడౌన్‌లను నిర్మించి అందుబాటులోకి తెచ్చాయని వివరించారు. సొసైటీల సీఈఓలు, సంఘ జమా ఖర్చులు, బడ్జెట్‌ నివేదికలను చదివి వినిపించారు. సీఈఓలు వీరవెంకయ్య, సత్యనారాయణ, భుజంగరావు, సంఘ పర్సన్‌లు వంటిపల్లి వెంకటేశ్వరరావు, దాసరి రాంబాబు, మందలపు మూర్తి, సంఘ మాజీ చైర్మన్‌ ఆచంట సూర్యనారాయణ, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సాయుధ దళాల కవాతు

జంగారెడ్డిగూడెం రూరల్‌: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు ధైర్యం కల్పించేలా గ్రామాల్లో సాయుధ దళాలతో కవాతు నిర్వహిస్తున్నట్లు జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవిచంద్ర అన్నారు. మండలంలోని పేరంపేట, పంగిడిగూడెం సాయుధ దళాలతో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ రాజేష్‌, ఎస్సై జ్యోతిబాస్‌లు పాల్గొన్నారు.

తాడువాయి శైవక్షేత్రంలో ఏర్పాట్ల పరిశీలన



ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ రవిచంద్ర

జంగారెడ్డిగూడెం రూరల్‌: తాడువాయి శ్రీభద్రకాళి సమేత వీరేశ్వరస్వామి క్షేత్రంలో ఈనెల 8న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఐదు రోజుల ఉత్సవాల్లో భద్రతా ఏర్పాట్లను జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవిచంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. పోలీస్‌ శాఖ ద్వారా పటిష్టమైన బందోబస్తును ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆలయం పక్కనే ఉన్న రిజర్వాయర్‌ ప్రాంతానికి భక్తులకు వెళ్లరాదని సూచించారు. భక్తుల స్నానాలకు షవర్లను ఏర్పాటు చేశారని తెలిపారు. సీఐ రాజేష్‌, ఎస్సై జ్యోతిబాస్‌, మాజీ ఎంపీటీసీ సభ్యులు సత్రం లక్ష్మణరావు, దేవస్థానం చైర్మన్‌ పాపోలు వెంకటేశ్వరరావు, సర్పంచ్‌ యరమాల సత్యవతి, ఎంపీటీసీ పోడపాటి నందిని, వైఎస్సార్‌ సీపీ నాయకులు పల్లా గంగాధరరావు, కనికళ్ల ప్రసాద్‌, వీరెంకి సత్యనారాయణ, బుద్దాల సత్యనారాయణ, చీదిరాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.